# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

# ఇబ్రాహింపట్నంలో కాంగ్రెస్ ఎన్నికల ర్యాలీపై రాళ్ల దాడి

**-బిఆర్ఎస్ భారీ కుట్ర : మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపణ**
**-కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాల ధ్వంసం**
**-పలువురు పోలీసులకు గాయాలు**


లాఠీచార్జ్ చేస్తున్న పోలీసులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 9(ప్రభాతవార్త)**

ఇబ్రాహింపట్నం నియోజకవర్గంలో గురువారం ఎన్నికల నామినేషన్ ఆర్‌డివో కార్యాలయ సమీపంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన రాళ్లదాడితో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకోవడం ఇరుపార్టీల నాయకులను, కార్యకర్తలను పోలీసులు లాఠీ చార్జీ చేసి చెదరగొట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి చెందిన పార్టీ ప్రచార రథాలతోపాటు, కాంగ్రెస్ పార్టీకి చుందిన 60 మంది కార్యకర్తలు కూడా రాళ్ల దాడితో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారని పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అరోపించారు. ఈ సంఘటన జరిగిన అనంతరం ఆయన స్థానికంగా విలేకర్లు మీడియా సామావేశంలో మాట్లాడుతూ స్థానికంగా ఒకరిద్దరు పోలీసు అధికారులు, ఎన్నికల అధికారుల తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రశాంత వాతవరణంలో తాము ఎన్నిలక నిబ్బందల ప్రకారం ర్యాలీగా వస్తున్న తమపై బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డితోపాటు అతని కుమారుడు బంటి ముందుగానే ఒక పథక ప్రకారం ఒక వేయ్యి మంది కిరాయి గుండాలతో ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులపై కార్యకర్తల విచక్షణ రహితంగా దాడి చేయడాని మల్‌రెడ్డిరంగారెడ్డి ఖండించారు. గురువారం జరిగిన సంఘటన చూస్తుంటే మనమంత ప్రజాస్వామ్యంలోనే ఉన్నమా అనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇబ్రాహింపట్నంలో బిఆర్ఎస్ పార్టీ ఓటమి భయంతోనే పార్టీ నాయకులు ఇలాంటి దాడులకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. అధికార పార్టీ ముసుగులో అక్రమంగా సంపాదించిన కోట్లాది రూపాయాలతో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఈ దుర్మార్గానికి పాల్పడుతున్నారని రంగారెడ్డి ఆరోపించారు. స్థానికంగా విదులు నిర్వహిస్తున్న ఒక్కరిద్దరు పోలీసు అధికారులు ఎన్నిలక నిబందనలు తుంగలో తొక్కి అధికార పార్టీ ఎమ్మేల్యేకు తొత్తులు మారుతున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే ఈ అధికారులపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తాను ముందుగానే ఇలాంటి దాడులకు బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తారని రాష్ట్ర పోలీసు డిజిపి తనకు తగిన భద్రత కావాలని విన్న వించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర పోలీసు అధికారులు రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారులు నిస్పక్ష పాతంగా విచారణ చేపట్టి ఈ దాడికి కారకులపైన కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో తనకు ఎన్నికల సమయంలో 8 ప్లెస్ 8 పోలీసు భ ద్ర కల్పించారని ఆయన అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న తనకే ఈ విదంగా ఉంటే స్వతంత్ర అభ్యర్థుల పరిస్థితి ఎలా ఉంటదని ఆయన ప్రశ్నించారు. ఈ ర్యాలీ జరిగిన సమయంలో ఎఐసిసి యుజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ నియోజకవర్గం పరిధిలోని మున్సిపల్ చైర్మన్లు శ్రవంతి, స్వప్నచిరంజీవి, హారతిప్రవీణ్, అనురాదారాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మిపతిగౌడ్, శేఖర్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, సామాల కిరణ్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు మహిపాల్, నిత్యనిరంజన్‌రెడ్డి. బృంగిదాసుగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

## పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు : జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9, ప్రభాతవార్త :** ఈ నెల 30వ తేదీన ఎన్నికల పోలింగ్ ఉన్న దృష్ట్యా ఆ రోజున వేతనంతో కూడిన సెలవును ఇవ్వటం జరిగిందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగ 30వ తేదీన పోలింగ్ జరుగనున్నందున వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగ సెలవు ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల సందర్భంగ ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తూ ప్రభుత్వం రాజపత్రం (గెజిట్) జారీ చేసిందని అన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలు మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని వందశాతం ఓటింగ్ జరిగేలా సహకరించాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కోరారు.

## జిల్లా వ్యాప్తంగా 83నామినేషన్లు స్వీకరణ : కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9, ప్రభాతవార్త :**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 83నామినేషన్లు అందినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ 83నామినేషన్లు 68మంది దాఖలు చేయటం జరిగిందన్నారు. రెండు నామినేషన్లు చొప్పున 12మంది వేయటం జరిగిందన్నారు. అయితే కూకట్‌పల్లి నుంచి ఒకరు 4నామినేషన్లు సెట్లు వేయటం జరిగిందన్నారు. ఇక మేడ్చల్ నుంచి నామినేషన్లు 27, మల్కాజ్‌గిరి నుంచి 13, కుత్బుల్లాపూర్ నుంచి 13, కూకట్‌పల్లి నుంచి 14, ఉప్పల్ నుంచి 16నామినేషన్లు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే మేడ్చల్ నుంచి సిహెచ్ మల్లారెడ్డి(బిఆర్ఎస్) నామినేషన్ అందజేశారు. అయితే మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్)లు భారీ ఎత్తున ర్యాలీగ విచ్చేసి ఆ తరువాత నామినేషన్లు వేయటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ఇప్పటి వరకు 156నామినేషన్లు అందినట్లు కలెక్టర్ తెలిపారు.



# నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే ప్రమోషన్ ఖాయం

**-జనంలో ఉండే నాయకుడా ..జైలుకు వెళ్ళే నాయకుడా**
**-రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్..కేసీఆర్ కాదు : నరేందర్‌రెడ్డి**
**-కొడంగల్‌లో భారీ జనసందోహం మధ్య కెటిఆర్ రోడ్‌షో**

**కొడంగల్, నవంబర్ 9(ప్రభాతవార్త**

ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే అవసరమైతే సీఎం కేసీఆర్ కాళ్ళుపట్టుకొని అయినా సరే నరేందర్‌రెడ్డికి మంత్రి పదవి ఇపిస్తానని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహించిన రోడ్‌షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపం నుంచి భారీ జనసందోహం మధ్య రోడ్‌షో కొనసాగింది. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి మంత్రులు కేటీఆర్, మహేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతు నిత్యం జనాల్లో ఉండే నరేందర్‌రెడ్డిని 2వ సారి గెలిపిస్తే సీఎం కాళ్ళు పట్టుకొనైనా సరే మంత్రి పదవి ఇప్పిచ్చే బాధ్యత తీసుకుంటానన్నాడు. రోడ్‌షోకు తరలివచ్చిన జనాన్ని చూసి రేవంత్‌రెడ్డి 15వ తేదిన నామినేషన్ వాపస్ తీసుకుంటాడని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ తెలంగాణా రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. ఎన్నికల్లో 3వసారి బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా నెలకు రూ.3000ఇస్తామని, అసరా పింఛన్ రూ.5వేలకు పెంపు, సిలెండర్‌ను రూ.400కే ఇస్తామన్నారు. అలాగే పొలం లేని రైతులకు 93లక్షల తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5లక్షల కేసీఆర్ భీమా, సన్నబియ్యం, రైతుబంధు రూ.16వేలకు పెంపు అందిస్తామని ప్రకటించారు. తెలంగాణాకు ఒకే ఒక్క గొంతు నొక్కేందుకు ఢిల్లీ నుంచి రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, మోదీ అంట ఖర్గే అంట గుంపులు గుంపులుగా ఢిల్లీ నుంచి వస్తునా న్నరని 55 ఏళ్ళు కాంగ్రెస్ వారికి అవకాశం ఇస్తే ఏంచేశారని ప్రశ్నించారు. కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..కరెంటు పోయిందని కాంగ్రెస్‌పై సెటైర్లు వేశారు. ఆ రాష్ట్ర ప్రజలు ఎంతో బాధ పడుతున్నారని, కాంగ్రెస్‌కు ఓటేసి పొరపాటు చేశామని, తాము చేసిన పొరపాటును తెలంగాణా ప్రజలు చెయ్యవద్దని కొడంగల్‌లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారని మంత్రి గుర్తు చేశారు. నీళ్ళు కావాలా..కన్నీళ్ళు కావాలా..కష్టాలు కావాలా ఆలోచించుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి అంటున్నాడు సోనియమ్మ తెలంగాణా ఇచ్చింది అని కాంగ్రెస్ వాళ్ళు అటే చెప్పుతో కొడితే బుద్ధి వస్తుందని అన్నారు. ఎందుకంటే ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగం చేస్తే తెలంగాణా వచ్చిందన్నారు. పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డిపై మంత్రి విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి బ్లాక్ మెలర్..రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్ అంటూ ఆయన ఎమ్మెల్యేగా ఉండి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో కొడంగల్ పేరును నాశనం చేసిండని విమర్శించారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాడని,, రేవంత్‌రెడ్డి వ్యవహారం చూస్తుంటే ..తెగ బలిసిన కోడి చికన్ షాపుకు ముందుకు వచ్చి తొడగొట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కొంటుండొచ్చు కానీ ప్రజలను కొనలేడని కితాబు ఇచా ్చరు. జనం మద్యలో ఉండే నాయకుడు కావాలా..జైలుకు వెళ్ళే నాయకుడు కావాలా అలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అవసరం లేదని, నరేందర్‌రెడ్డి చాలన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా నరేందర్‌రెడ్డి అందుబాటులో ఉన్నాడు.. కనీసం ఫోన్‌లోకూడా అందుబాటులో లేని రేవంత్‌రెడ్డి కావాలా అన్నారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్ళు గ్రామాలకు వచ్చి ఓట్లు వేయమని అడుగుతారు. నమ్మి మోసపోకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొడంగల్‌లో నరేందర్‌రెడ్డి గెలిచిన వెంటనే మద్దూర్ మండలాన్ని మున్సిపల్‌గా చేస్తానని, కొడంగల్‌కు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే బాధ్యత తీసుకుంటానని అన్నారు. అలాగే కొడంగల్‌లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని హమీ ఇచ్చారు. నరేందర్‌రెడ్డి చెప్పిన ప్రతి పని చేస్తానని మీరు మాత్రం బ్యాలెట్ బాక్స్‌లో గుద్దుడు గుద్దితే రేవంత్‌రెడ్డి పారిపోవాలని అన్నారు. నవంబర్ 20న బ్యాలెట్ బాక్స్ తెరిస్తే కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకులు దుమ్ము దులుపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతు తెలంగాణాలో 3వ సారి విజయంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, కొడంగల్‌లో నరేందర్‌రెడ్డి 2వ సారి విజయం సాధించడం ఖాయమన్నారు. రోడ్‌షోలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతు కొడంగల్ ఎమ్మెల్యేగా తాను నిత్యం ప్రజల్లో ఉంటు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ప్రోత్స హంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడుతు ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధిలో కొడంగల్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. రోడ్‌షోలో నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గీ, మద్దూర్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల, కొత్తపల్లి, గుండుమాల్ తదితర మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తరలివచ్చారు.

# ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి**

**వికారాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్త:**

త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఓటరు చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొని పాలనలో పాలుపంచుకోవాలని సూచించారు. నగదు, మద్యం ఇతర బహుమతులు ప్రలోభాలకు తలోగ్గకుండా నైతికంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలోని అన్ని మండలాలలో ప్రచార రథం తిరుగుతూ అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఏమైనా ఉల్లంఘనలు జరిగినట్లయితే సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫిర్యాదు చేసిన 100 నిమిషాలలో ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా నగదు పంపిణీ, మద్యం, కానుకల పంపిణీ, విద్వేష పూరిత ప్రసంగాలు వంటి ఉల్లంఘనలను సి విజిల్ యాప్ ద్వారా తెలియపరచాలన్నారు. సి-విజిల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఓటరు చైతన్య రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు**
**- తాండూరు న్యాయమూర్తి శివలీల**



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి.

**తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :**

చట్లాపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాండూరు సివిల్ జడ్జ్ న్యాయమూర్తి శివలీల తెలిపారు. జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం తాండూరు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆద్వర్యంలో పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి శివలీల హజరై మాట్లాడుతూ.. చట్టాలపై విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, రూరల్ సిఐ రాంబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మఠం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాశం రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్, న్యాయవాదులు అగ్గనూర్ జగదీశ్వర్, పి.గుందప్ప, రవీందర్, రవికుమార్, విశ్వనాథ్, కమలాకర్, బందెప్ప, మహిళా న్యాయవాదులు వాణిశ్రీ, రజిత, అనిత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన వజ్రేష్ యాదవ్

**కీసర, అక్టోబరు9, ప్రభాతవార్త:**

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గురువారం కీసర ప్రధాన చౌరస్తా నుండి వేలాది మంది కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ రాజేష్ కుమార్‌కి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ నామినేషన్ వేయడంతో కార్యకర్తలు, అభిమానులు వేలాది సంఖ్యలో రావడంతో కీసరలో జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దమర్రి నరిసింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, జడ్పి చైర్మన్ మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదతితరులు పాల్గొన్నారు.


కీసర ఆర్‌డిఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

**కీసరగుట్ట రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న వజ్రేష్ యాదవ్:**

తెలంగాణ రాష్ట్రంలోనే సుప్రసిద్ద శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ వేదపండితులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కందుకూరులో హోరా హోరీ ప్రచారాలతో దూసుకుపోతున్న రాజకీయ పార్టీలు

**కందుకూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలో ఎన్నికల ప్రచారం హోరెత్తి పోతుంది. ఒకవైపు నామినేషన్‌ల పర్వం జరుగుతుండగానే మరోవైపు నాయకులు కార్యకర్తలు పోటాపోటీగా ప్రచారాలను సాగిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నా కార్యకర్తల భలం బలగం ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రచారంలో ముందున్నాయి. ?ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ గ్రామల వారిగా పార్టీ ఎన్నికల కార్యాలయాలను ఏర్పాటుచేసుకుని ప్రచారాన్ని మొదటిదశ ప్రచారం పూర్తిచేసి రెండవపర్యాయం ప్రచారంలో దూసుకు పోతుండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖరారు కావడంతో నూతన ఉత్సాహంతో బయలెల్లిన నాయకులు కార్యకర్తలు గ్రామాల వారిగా ర్యాలీలు నిర్వహిస్తు పార్టీ ప్రచార కార్యాలయాలను తెరుస్తు ఇంటింటి ప్రచారాలతో ముందుకు సాగుతున్నారు. పటిష్టమైనక్యాడర్ ఉన్న బిజెపి అభ్యర్థి ముందుగానే ప్రకటించడంతో బూతుస్తాయి క్యాడర్‌తో సమావేశాలు నిర్వహించి ప్రటిష్టమైన ప్రణాళికలతో ముందు కెలుతున్నారు. గ్రామల వారిగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు మోటర్‌సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తు ప్రచారంలో దూసుకు పోతున్నారు. పార్టీ అభ్యర్థి ఇప్పటికే కొన్ని గ్రామాలలో పర్యటించారు. ఇక బిఎస్‌పి పార్టీ అభ్యర్థి పోటీ చేసి ఉండడం సామాజిక కార్యక్రమాలతో ప్రజలలో కొంత పరిచయాలు కల్గిఉండడంతో అక్కడక్కడ ప్రచార అలికిడి వినిపిస్తుంది ఎన్నికలకు సమయం ఇంకా 20 రోజులు ఉండగా ఈ సారి ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగే అవకాశాలు ఉంటాయని ప్రజల నాడి గుర్తించడం చాలా కష్టంగా ఉంటుందని ఓటర్లు అందరిని అదరిస్తునే ఓటు వేసే సమయానికి ఎవరిని బలపరుస్తారనేది ప్రశ్నార్థకంగా మిగులుతుందని ప్రస్తుతం పార్టీల వారిగా గ్రామాలలో జరుగుతున్న ర్యాలీలలో గాని పెద్దనాయకులు ఏర్పాటు చేస్తున్న సభలకు జనసమీకరన చేసే సమయంలో గాని ప్రజలంతా వెలుతున్నారు అన్ని పార్టీల వారికి సముచిత స్తానం ఇస్తున్నారు. కానీ వారిమదిలో ఉన్న అలోచనను ఎవ్వరికి తెలియనీయకుండా పోతున్నారని పరిశీలకులు పేర్కోటున్నారు. రసవత్తర రాజకీయానికి ఇంకా సమయం ఉంది ప్రజల తీర్పు ఎలాుంటుందో వేచిచూడాలి

## ఎన్కెపల్లి సమీపంలో కనిపించిన చిరుత

**- భయాందోళనలో ప్రజలు**

**పూడూరు. నవంబర్ 9, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి గేట్ సమీపంలోగల పొలంలో చిరుతపులి కనిపించి ప్రజల్లో కలకలం సృష్టించింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారు. గత నెల 24వతేదీన దామగుండం అడవిలో చిరుతపులి ఓ లేగదూడను చంపి తప్పించుకొని తిరుగుతున్న సంగతి సిసి కెమెరా ఫుటేజీల ద్వారా గుర్తించిన అటవీశాఖ అధికారులు చిరుత తప్పించుకొని తిరుగుతున్నట్లు ప్రకటించారు. నాటినుండి నేటివరకు చిరుత ఆనవాళ్లు కనిపించలేదు. అయితే గురువారం ఒక్కసారిగా కనిపించడంలో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం గురువారం ఉదయం సమయంలో గొంగుపల్లి సమీపంలోని ఓఫాంహౌస్‌లో పనిచేస్తున్న అంజయ్య అనేవ్యక్తి తన మేకపొట్టేలును మేపుకొచ్చేందుకు ఎన్కెపల్లి గేట్ సమీపంలోని ఓ వ్యవసాయ బావి బోరువద్దకు వెల్లాడు. అప్పటికే మేత చేనులో పడుకొని ఉన్న చిరుతపులి మనిషి కదలికలను పసిగట్టి ఒక్కసారిగా గోల్ఫ్‌దిక్కు పరుగెత్తుతుండడంతో చూసిన సదరు వ్యక్తికి నోటమాటరాక వనికిపోతూ పక్కనేఉన్న బస్‌స్టేజీ వద్దకు పరుగెత్తుకుంటూవచ్చి ప్రయాణీకులకు వివరించగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంపై అటవీశాఖ బీటు అధికారి వీరబాబును సంప్రదించగా దామగుండం అడవిలో ఒకటి, అనంతగిరి అడవిలో మరోటి చిరుతలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వికారాబాద్‌కు విచ్చేసిన ఎన్నికల కమిషన్ సాధారణ పోలీస్ ఎన్నికల పరిశీలికులు

**-స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి**


ఎన్నికల కమీషన్ సాదారణ, పోలీస్ ఎన్నికల పరిశీలకులతో ముచ్చటిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికారాబాద్‌కు విచ్చేసిన ఎన్నికల కమిషన్ సాధారణ, పోలీస్ పరిశీలకులు సుధాకర్ గ్యాలగ్సో, పి.ఆకాష్, ఠాకూర్ తాపలకు గురువారం అనంతగిరి హరిత రిసార్ట్ లో జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకు సుధాకర్ ఐఏఎస్, సాధారణ పరిశీలకులుగా అదే విధంగా పి.ఆకాష్ ఐఏఎస్ తాండూర్, కోడంగల్ నియోజకవర్గాలకు సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తారని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యవహార శైలిని ఠాగూర్ తాప ఐపీఎస్ పోలీస్ అబ్జర్వర్ పరిశీలించ ు న్నారు. వ్యయ, పోలీస్ పరిశీలకులను స్వాగతించిన వారిలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు, అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యా నాయక్, తాండూర్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ కృష్ణన్, డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర లు ఉన్నారు.

## జిల్లాకు ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగా పూర్వా గార్గ్ నియామకం

**- ఆమెకు స్వాగతం పలికిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9, ప్రభాతవార్త**

జిల్లాకు ఎన్నికల సాధారణ పరిశీలకురాలుగ పూర్వా గార్గ్ నియమితులై మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ఆమె విచ్చేయటంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ మర్యాదపూర్వకంగ స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ఆమె విచ్చేశారు. దీంతో కలెక్టర్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023 సందర్భంగ జిల్లాలో ఎన్నికల నిర్వాహణ పరిశీలన నిమిత్తం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని మల్కాజ్‌గిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు సాదరణ పరిశీలకురాలుగ పూర్వాగార్గ్(2015-ఐఏఎస్)ను (కేటాయించటంతో) నియమించటంతో ఆమె బాధ్యతలు చేపట్టటానికి కలెక్టరేట్‌కు విచ్చేశారు. ఇక ఆమె మల్కాజ్‌గిరి, ఉప్పల్ నియోజకవర్గాల సాదారణ పరిశీలకురాలుగ పూర్వాగార్గ్ వ్యవరించనున్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు ఎన్నికల సాదారణ పరిశీలకురాలు పూర్వా గార్గ్ విచ్చేయటంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికిన దృశ్యం

## బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ గాయత్రీ దేవాలయంలో మహా చండీయాగం



మంత్రి మల్లారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ అన్నోజిగూడ గాయత్రీ దేవాలయంలో మహా చండీయాగం నిర్వహిస్తున్న సీఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి భారీ మేజారిటీతో గెలుపొందాలని కోరుతూ అన్నోజిగూడ శ్రీ గాయత్రి దేవాలయంలో సీఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి గురువారం మహా చండీయాగం నిర్వహించారు. ఈ సందర్బంగా భద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధే పనులే గెలిపిస్తాయని అన్నారు. మంత్రి చేసిన మంచి పనులకు దైవబలం తోడు కావాలని శ్రీ గాయత్రీ అమ్మవారి ఆలయంలో మహా చండీయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్ నల్లవెల్లి లక్ష్మీ, మాజీ సర్పంచ్, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

### - బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య



నామినేషన్ పత్రాలకు చిలుకూరు బాలాజీ ఆలయంలో పూజలు చేయించిన చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త:** త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల భారీ ర్యాలీ నినాదాల మధ్య గురువారం ఆయన తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. తొలుత చిలుకూరు బాలాజీ ఆలయంలో నామినేషన్ పత్రాలను ఆలయ అర్చకులకు అందజేయగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, ఆ స్వామి దయ వల్ల మూడోసారి కూడా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ అందించిన సంక్షేమ పాలన చూసి బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి కాలె శ్రీకాంత్, చిలుకూరు గ్రామ టిఆర్ఎస్ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు గునుగుర్తి జేవంత్, ఆంద్రూస్, శ్రీహరి యాదవ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో గెలుపు కాంగ్రెస్‌దే : కంచర్ల వెంకట్‌రెడ్డి



.కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లిన అవుశాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గంలో గెలుపు కాంగ్రెస్‌దేనని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ నుండి గురువారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ నామినేషన్ కర్యక్రమానికి కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్బంగా కంచర్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్న మల్లారెడ్డి ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఈ ఎన్నికల్లో ఆయన ఓటమికి ఇదే ప్రధాన కారణమని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సల్మాన్ ఖాన్, నాయకులు మేడబోయిన జంగయ్య ముదిరాజ్, దొంకెని శంకర్ గౌడ్ తదితరులున్నారు.

## నేడు లంబాడ సంక్షేమ సమితి అత్యవసర సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9, ప్రభాతవార్త :** లంబాడ సంక్షేమ సమితి అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎ.ధనరాజ్ నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ లంబాడ సంక్షేమ సమితి సమావేశంలో భవిషత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు, ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలనే అంశంపై ఓ నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న లంబాడ సంక్షేమ సమితి నాయకులు, సభ్యులు పాల్గొనాలని ధనరాజ్‌నాయక్ కోరారు. లంబాడ సంక్షేమ సమితి కోసం అందరి నిర్ణయం మేరకు రాజకీయ భవిషత్ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు.

## ఎన్ఎన్ఆర్ఈఐలో 150 మంది రక్తదానం

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 150 మంది అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈసందర్బంగా హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి రక్తనిధి ప్రతినిధులు విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సివి క్రిష్టారెడ్డి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానాన్ని మించిన గొప్పదానం మరొకటి లేదని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ రాజేందర్, పలు విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సొసైటీ మాజీ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకారం సంఘం మాజీ డైరెక్టర్ ఆకిటి నర్సింహ్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార బీఆర్ఎస్‌పార్టీకి గుడ్‌బై చెప్పిన నర్సింహ్మారెడ్డి తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దనంజయ్, మాజీ ఉపసర్పంచులు బాల్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు నాగరాజు, వెంకటేశ్, నాయకులు రవీందర్, కరుణాకర్‌రెడ్డి, పాండు, గణేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యం

శామీర్‌పేట నవంబరు9,ప్రభాతవార్త : కోటక్ మ్యూచువల్ ఫండ్ హైదరాబాద్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) భాగస్వామ్యంతో పెట్టుబడిదారుల మధ్య అవగాహన కార్యక్రమం,సీఖో పైసోకి భాషాని నిర్వహిస్తోంది. ఉపాధ్యాయు లు ఆర్థిక అవగాహన వృద్ధిని పెంపొందించడం కోసం వారిని శక్తివంతం చేసే లక్ష్యంతో విస్తృతమైన విద్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యతకు మార్గం సుగమం చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబ డింది. అంతిమంగా ఇది సంభావ్య ప్రగతి శీల భవిష్యత్తువైపు దేశ ప్రయాణానికి దోహదపడుతుంది. తెలంగాణలోని 2925 మంది సిబిఎస్ఈ ఉపాధ్యాయులకు ఆర్థిక అక్షరాస్యత గురించి అవగా హన కల్పించడమే లక్ష్యమన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల కష్టాలు తీరుతాయి



కీసరలో కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేయడానికి వెలుతున్న భారీ ర్యాలీలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి తోటకూరన వజ్రేష్ యాదవ్

**కీసర, అక్టోబరు9, ప్రభాతవార్తః**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం కీసరలో నామినేష్ వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు ఎప్పుడూ కూడా మాట తప్పవని ప్రజాభీష్టం మేరకే నడుచుకుంటుందని అన్నారు. కాంగ్రెస్‌లోనే ప్రజా పాలన సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హమీలను అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్‌తోనే

### - బీఆర్ఎస్ మోసపూరిత పాలను తరిమెద్దాం
### -మంత్రి మల్లారెడ్డి కబ్జాల భాగోతం బయటపెడుతా
### -కాంగ్రెస్ ర్యాలీలో అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియా గాంధీ రుణం తీర్చుకుంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు విసుగుచెందారని కాబట్టే కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెటిపించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో టిడిపి మద్దతు తమకు పూర్తిగా ఉందన్నారు. మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలో పేద ప్రజల దగ్గర నుండి అక్రమంగా లాక్కున్న భూములంటిని తిరిగి ప్రజలకు ఇప్పిస్తానని హామీ ఇస్తున్నానన్నారు. నామినేషన్ వేయడానికి ర్యాలీగా వచ్చిన వేలాది సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దమర్రి నరిసింహ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్దన్‌రెడ్డి, జడ్పి చైర్మన్ మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, స్దానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదతితరులు పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు ..పార్టీ గెలుపే లక్ష్యం : మధుకర్‌రెడ్డి

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త**
పదవులు శాశ్వతం కాదని, బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మూడు చింతలపల్లి మండల బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో ఆయనతో పాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఎన్.నందారెడ్డిలు మాట్లాడుతూ రాజకీయంలో పార్టీలు మారితే విలువలు తగ్గుతాయన్నారు. భవిషత్ ఉండదని, కొందరు నాయకులు పదవులు అనుభవించి పార్టీలు మారటం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణను దేశానికే ఆదర్శంగ నిలిపిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించటానికి పనిచేస్తున్నామని, పదవులను ఆశించకుండ పనిచేస్తున్నామన్నారు. అయితే శామీర్‌పేట సొసైటీ డైరెక్టర్లు ఎం.ప్రతాప్‌రెడ్డి, కె.నరేందర్‌రెడ్డి, జిలకర విష్ణులను కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరిని మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి విమర్శించారు. అయితే స్వతహాగ ఆ డైరక్టర్లు కాంగ్రెస్ అంటే ఇష్టం లేదని, బిఆర్ఎస్‌లోనే కొనసాగుతామని తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగిందన్నారు. అభివృద్దిలో, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగ నిలిచిందని డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ



మూడుచింతలపల్లిలోని బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పాల్గొన్న ఎండి జహంగీర్, ఎన్.నందారెడ్డి, పలువురు నాయకులు

నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.అనిల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు మురళీగౌడ్, సర్పంచులు జామ్ రవి, కృపాకర్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, మురళిగౌడ్, సంతోష్‌రెడ్డి, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో సీలింగ్ భూముల విక్రయాలను నియంత్రించాలి

**కందుకూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:**
మాకుటుంబ పెద్దగా సంక్రమించిన సీలింగ్ భూమిని మా అన్న నాదే నంటు విక్రయానికి పెట్టాడని అట్టి భూమిపైన అధారపడి జీవిస్తున్న మాకు జీవనోపాది లేకుండా పోతుందని ఈ విషయంలో మాకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మా గ్రామంలో జరుగుతున్న సీలింగ్ భూ విక్రయాలను నియంత్రించాలని కోరుతు గురువారం మండల పరిదిలోని కొత్తూరు గ్రామానికి చెందిన రైతు మీగడ క్రిష్ణ తండ్రి బుచ్చయ్య మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయమై మీదగక్రిష్ణ మాట్లాడుతు కొత్తూరు రెవెన్యూ పరిదిలోని సర్వేనెంబర్ 232, 233,235 లలోని భూమినిసుమారు 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిరుపేదలకు సీలింగ్ పట్టాలు ఇచ్చిందన్నారు. అట్టిభూమిని అయాకుటుంబాలు అనాటినుడి సాగుచేసుకుంటు జీవనం సాగిస్తున్నాయి. మీగడ బుచ్చయ్య కుటుంబానికి సర్టిఫికెట్ ఇచ్చే సమయం లో బుచ్చయ్య కుటుంబంలోని పెద్దకొడుకు యాదయ్య పేరుమీద సీలింగ్ సర్టిఫికెట్ ఇవ్వగా అ భూమిని మేము కలిసి సాగు చేసుకుంటున్నాము. నేడు అట్టి భూమి నాఒక్కనికే స్వంతమని ధరని ద్వారా పట్టాదారు పాసుపుస్తకం నాకే వచ్చింద ని అట్టి భూమిని విక్రయానికి పెట్టినట్లు తెలుస్తుందని ఈ విషయంలో విచారణ జరిపి సీలింగ్ పట్టా భూములను విక్రయించ కుంటా చర్యలు తీసుకోవాలని ఇంటి పెద్దగా మా అన్నగారి పేరున వచ్చిన భూమిని మా అన్నదమ్ము ల బాగస్వామ్యం ఉండేలా చూడాలని కృష్ణ అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారు లకు నివేదించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పేర్కొన్నట్లు క్రిష్ణ తెలిపారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపుతోనే పేదలకు సరైన న్యాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 16వ వార్డులోని బాలాజీనగర్‌లో ఆయన కాంగ్రెస్‌పార్టీ వార్డు కార్యాలయాన్ని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌తో కలిసి రిబ్బన్ కత్తిరించి ఆఫీసును అందుబాటులోకి తెచ్చారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి మేడ్చల్ ఎమ్మెల్యేగా వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈసందర్బంగా నాయకులను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, డీసీపీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సగ్గు అనిత, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, ఉపాధ్యక్షులు ఫారూఖ్, నాయకురాలు వేల్పుల అనురాధ, నాయకులు కందకట్లమాధవరెడ్డి, కట్కూరి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్

## విద్యుత్తు పోలుకు ఢీకొని యువకుడి మృతి

**కోట్‌పల్లి, నవంబరు 09, ప్రభాతవార్త;** అతివేగంతో బైక్‌పై వెళ్తూ విద్యుత్తు పోలుకూ డీకోని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నాడు చోటు చేసుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన గోల్లె ప్రవీణ్ వయస్సు 25, బుధవారం నాడు రాత్రి పది గంటల సమయంలో బైక్‌పై బార్వాద్ నుంచి తాండూర్ వెళ్తూ కోట్‌పల్లి చౌరస్తా పక్కన ఉన్న విద్యుత్తు పోలుకూ బలంగా డీకోట్టడంతో అక్కడేక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి ఏల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించిన్నట్లు ఎస్సై స్రవంతి పేర్కోన్నారు,

## సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి మృతి

**పూడూరు. నవంబర్ 9, ప్రభాతవార్త :** బైకును సిమెంట్ ట్యాంకర్ ఢీకొట్టిన ఘటనలో ఓవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలంలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి అనుబంధ గ్రామం పోతిరెడ్డి గూడకు చెందిన బర్ల బాలశంకర్ (23) అనేవ్యక్తి బుధవారం రాత్రి 9గంటల ప్రాంతంలో తన బైకుపై అత్తగారు గ్రామం బసిరెడ్డిపల్లికి బయలుదేరాడు. అయితే మండల పరిధిలోని మీర్జాపూర్‌గేట్ సమీపంలోకి రాగానే అతివేఘంగా ఎదురుగా వస్తున్న కెఎ 32,డి 4167 నెంబరుగల సిమెంట్ ట్యాంకర్ బైకును ఢీ కొట్టడంతో బైకుపై వెళుతున్న బాలశంకర్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి అంజయ్య పిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అన్నోజిగూడలో యువకుడి దారుణ హత్య

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో తన తల్లితో కలిసి ధారావత్ కరణ్ నాయక్ ( 19 ) నివాసం ఉంటున్నాడు. అదే కాలనీలో నివాసం ఉంటున్న కొందరు యువకులు కరణ్ నాయక్‌కు ఫోన్‌చేసి ఇంటికి పిలిపించుకుని దారుణంగా కొట్టారు. దీంతో కరణ్ నాయక్ అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. యువకుడిపై దాడికి పాల్పడిన తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. హత్యకు కారణమైన మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమై ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. మృతుడు పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ బంధువుగా స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ ఇంఛార్జి సీఐ మహేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ ప్రజాసంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ది

### -మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధిచూపిస్తా: మల్లారెడ్డి



చౌదరగూడలో బీఆర్ఎస్‌పార్టీ కార్య కర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే మెనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో గురువారం సాయంత్రం గ్రామ బీఆర్ఎస్‌పార్టీ కార్య కర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని మరోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజాసంక్షేమ పథకాలతో ప్రజలకు వివిధ రకాలుగా మేలు జరిగిందని తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి రాములు గౌడ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్ గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## వజ్రేశ్ నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తోటకూర వజ్రేశ్ యాదవ్ మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా వెళ్లారు. కీసర ఆర్‌డిఓ కార్యాలయంలో గురువారం తన వజ్రేశ్‌యాదవ్ నామినేషన్ దాఖలు చేయగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, గ్రామాల నుంచి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు డిసిఎంలు, వ్యాన్లు, కార్లలో పెద్దసంఖ్యలో ఓఆర్ఆర్ మీదుగా కీసరకు తరలివెళ్లారు. ఘట్‌కేసర్ మండలం నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మున్సిపాలిటీ నుంచి అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్‌ల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు. ఎదులాబాద్, ఘణాపూర్, చౌదరిగూడ, మర్రిపల్లిగూడ, వెంకటాపూర్ తదితర గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు వజ్రేశ్‌యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి తరలారు. వెంకటాపూర్ నుంచి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 250 మంది ర్యాలీగా వెళ్లారు. శివరాజు, చంటి శ్రీధర్, బాలరాజు, వంశీ, ఉపేందర్, సురేశ్, మల్లికార్జున్, ఉదయ్, వెంకటేశ్, విష్ణు, బిట్టు, శివ, బాలు, పెంటయ్య, వంశీ, అనిల్, నాగరాజు, వినోద్, సత్తయ్య, శ్రావణ్, జంగయ్య, సుధాకర్‌తో పాటు మహిళలు వెళ్లారు.

## మేడ్చల్ బిజెపి టికెట్ విక్రమ్‌రెడ్డికి ఖరారు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9, ప్రభాతవార్త**
మేడ్చల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పి.విక్రమ్‌రెడ్డిని ఖరారు చేశారు. భారతీయ జనతాపార్టీ అధిష్టానం నాలుగోజాబితాలో మేడ్చల్ బిజెపి అభ్యర్థి పి.విక్రమ్‌రెడ్డి పేరును ఎట్టకేలకు ప్రకటించింది. ఉత్కంఠతల మధ్య ఆలస్యంగ ఎట్టకేలకు బిజెపి అభ్యర్థిగా పి.విక్రమ్‌రెడ్డి ఎంపిక చేసింది. శుక్రవారం ఆయన నామినేషన్ వేయనున్నారు.



చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అలూరు ఎంపిటిసి వడ్డ నరేందర్, చన్వెల్లి ఎంపిటిసి మమతాభూపతిరెడ్డిలు టిపిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో బల్వంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, మహేష్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, పి.రాకేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కురువ శ్రీనివాస్, సోమ ప్రవీన్‌రెడ్డి, షిరిడిరెడ్డిలున్నారు

## ప్రమాదవశాత్తు కంపెనీ ఉద్యోగి మృతి

**శంకర్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలోని అర్బన్ ట్రిల్ల ప్రాజెక్టు అపార్టుమెంట్‌లో పని చేస్తున్న 62 ఏండ్ల కింకర్ ప్రధాన్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలను మోకిల్ సిఐ నరేష్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో పని విషయమై మాట్లాడుతూ ఉండగా సిమెంటు ఇటుకలు కింకర్ ప్రాధాన్ తలపైన పడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు పంపించారు. బాధితుడి స్వస్థలం వెస్ట్ బెంగాల్‌లోని మిడ్నపూర్ అని తెలిపారు. అతని మృత దేహాన్ని బంధువులకు అప్పగించారు.

## మళ్లీ బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్న డైరక్టర్లు

### -ఇలా కాంగ్రెస్‌లో చేరి.. అలా తిరిగి గులాబిలో చేరిన వైనం



అలియాబాద్‌లో సొసైటీ డైరక్టర్లను బిఆర్ఎస్‌లో చేర్పించిన మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు తదితరులు

**శామీర్‌పేట, నవంబరు 9, ప్రభాతవార్త**
శామీర్‌పేట రైతు సేవా సహకర సంఘం డైరక్టర్లు ముగ్గురు కాంగ్రెస్ పార్టీలో చేరిన మరుసటి రోజునే మళ్లీ తిరిగి బిఆర్ఎస్‌లో చేరినట్లు మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద గల సిఎంఆర్‌లో కాంగ్రెస్ నుంచి తిరిబి బిఆర్ఎస్‌లో కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. సహకారం సంఘం డైరక్టర్లు ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జి.విష్ణులను తిరిగి బిఆర్ఎస్‌లో చేర్చుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డితో పాటు శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, నియోజకవర్గ నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, పలువురు నాయకులు బి.మధు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:**
మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి ఎన్నికల బరిలో నిలిచిన మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, వార్డు కమిటీల అధ్యక్షులు, గ్రామాల్లో సర్పంచులు బైరు రమాదేవి రాములుగౌడ్, నిరుడి గీతా శ్రీనివాస్, కాలేరు సురేశ్, చిలుగూరి మంగమ్మసాయిలు, ఎంపిటిసిలు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్ రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మంకం రవి, వార్డుసభ్యులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, చౌదరిగూడ, మక్తా, సాదత్‌అలీగూడ, వెంకటాపూర్, తేనుగూడెం, ఘణాపూర్, ఫకీర్‌టెక్యా, లింగాపూర్ తదితర కాలనీల్లో గులాబి కార్యకర్తలు మంత్రికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



షాబాద్ నుండి చేవెళ్లకు బయలుదేరుతున్న జడ్పీటీసీ, తదితరులు

**షాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నామినేషన్‌కు షాబాద్ నుండి చేవెళ్లకు భారీ కార్ల ర్యాలీతో బయలుదేరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ 3వ సారి సీఎం కేసీఆర్ కావాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, ఇమ్రాన్, ముఖురాంఖాన్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయాం

### -భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

**కొత్తూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ మళ్లి అధికారంలోకి రాబోతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో మాజీ జడ్పీ వైస్‌చైర్మెన్ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి, కడంపల్లి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గణేష్‌తో పాటు 50మంది యువకులు రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ముచ్చటగా 3వ సారి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**కొత్తూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :**
షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రమాహరి జీవన్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రమా జీవన్ పాశం కృష్ణ ఆధ్వర్యంలో 6ఉచిత గ్యారంటిలపై ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాన్యులకు అండగా నిలిచేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలో భూములు లేనివారికి భూములు ఇల్లులేని వారికి ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం సామాన్యుల బతుకులు బాగుపడాలంటే షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల మంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వీర్లపల్లి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వీర్లపల్లి శంకర్‌కు కాంగ్రెస్ పార్టీ కేటాయించిన హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సురేష్, అబ్దుల్ గన్నిబాయ్, న్యాయవాది శ్రీనివాస్, జగన్, రమేష్ ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పురాతన శివాలయంలో బిజెపి పూజలు



శివాలయం కాలనీలోని పురాతన శివాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

**ఆమనగల్లు, నవంబర్09, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డులోని శివాలయం కాలనీ పురాతన శివాలయంలో గురువారం స్థానిక కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారిని గెలిపించాలని వేడుకుంటూ ఆలయ మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డులోని శివాలయంకాలనీ, ఉదయ్‌నగర్ కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి 5సార్లు ఓటమి చెందిన ఆచారిని ఆరవ సారైనా ఆదరించాలని కోరుతూ వారు ప్రజల నుండి ఓటును అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దుద్దు కృష్ణ యాదవ్, శ్రీకాంత్‌సింగ్, వద్దెరాజు, బైకని శ్రీశైలంయాదవ్, జెనిగల గిరియాదవ్, గజ్జె యాదమ్మ, తోట అశోక్, బండమీది మహేశ్, టిల్లుయాదవ్, గోరటి భరత్, ఆనంద్, బండ మల్లేశ్, నాగిళ్ళ లక్ష్మణ్, జెనిగల గిరియాదవ్, ముక్కెరి వెంకటేశ్, జెజ్జాయిల గిరి, హరినాథ్‌గౌడ్, శ్రీను, గజ్జె లక్ష్మిపతి, ఉమేశ్, శివ, ఏకుల శ్రీను, సాయి, శివ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుంది

**-కాంగ్రెస్ ప్రచారంలో మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్**



నామినేషన్ పర్వంలో భారీ జన సమీకరణ చేసిన శివశంకర్ గౌడ్‌కు స్వీటు తినిపిస్తున్న వీర్లపల్లి

**నందిగామ నవంబరు9, ప్రభాతవార్త :**
రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం. శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. నందిగామ మండలం చెగూరులో జరిగిన కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్ని 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి కెసిఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తున్నారని విసుగు చెందిన ప్రజలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలను భర్తి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ వస్తేనే సకల జనులు బాగుపడ్తారన్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు ,మాయలు, మంత్రాలు చేసిన కాంగ్రెస్ గాలిని ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటిలు అమలు



జిల్లెడు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 09,(ప్రభాతవార్త):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటి పథకాలను తప్పని సరిగా అమలు పరిచి తీరుతామని ఆ పార్టీ జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. గురువారం మండలంలోని జిల్లెడు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని వివరించారు. అలాగె వచ్చే ఎన్నికల్లో గెలుపొందితే చేపట్టబోయే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, భాస్కర్, జంగయ్య, గిరిధర్‌గోపాల్, శశిధర్, ఎల్లేశ్వర్, సత్యయ్య, నరేష్, వెంకటేష్, ప్రభాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కెసిఆర్ కృషి

**సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినర్సింహారెడ్డి**

**కడ్తాల్, నవంబరు 09 ప్రభాతవార్త :**
తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే బడుగు బలహీన వర్గాల సంక్షేమం మెరుగుపడాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్రఅధ్యక్షుడు కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలను బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అమలులో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలులో ఉన్నాయని అదేవిధంగా కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్న వ్యక్తి అని నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి కల్వకుర్తికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేస్తే అభివృద్ధి కొనసాగుతుందని, అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ద్వారా అందే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ గ్రామ అధ్యక్షుడు క్యామ వెంకటేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మదారం గణేష్‌గౌడ్, గురిగళ్ల రామచంద్రయ్య, రైతు అధ్యక్షుడు మంగళపల్లి నరసింహ, డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంప శ్రీనివాస్, నాగార్జున, సత్యం, బాబులు, అంజి, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## కాలే యాదయ్యకు... జనం నీరాజనాలు

**-గులాబీమయమైన చేవెళ్ల జాతీయ రహదారి**
**-పెద్ద ఎత్తున ర్యాలీ అడుగడుగున స్వాగతం**
**-కాలే యాదయ్య హ్యాట్రిక్ కోట్టడం మంత్రిగా ప్రమాణం ఖాయం**



చేవెళ్లలో ర్యాలీలో పాల్గోన్న మంత్రి మహేందర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి,కాలే యాదయ్య

**చేవెళ్ల, నవంబర్ 9, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్యకు జనం నీరాజనాలు పరికారు. గురువారం బిఆర్ఎస్ అభ్యర్ధిగా కాలే యాదయ్య నామినేషన్ వేసేందుకు వివిధ గ్రామాల నుండి నియోజకవర్గం కేంద్రంకు తరలివచ్చారు. చేవెళ్ళ జాతీయ రహదారి గులాబిమయమైంది. జన సంద్రంతో ప్రజలు పెద్ద ఎత్తున షాబాద్ చౌరస్తా నుండి చేవెళ్ల పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ తీశారు. పెద్ద ఎత్తున కాలే యాదయ్య అభిమానులు శ్రేణులు యాదన్న ఖామమని, మూడవ సారి గెలిచి రికార్డు సృష్టించడం తధ్యమని నినాదానాలు చేశారు. రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి, యువ నాయకుడు పి. కార్తిక్‌రెడ్డి, షాబాద్ జడ్‌పిటిసి అవినాష్‌రెడ్డి, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పిల్లి మాలతీ, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, సీనియర్ నాయకుడు దేశమోళ్ల అంజనేయులు ర్యాలీలో పాల్గోని చేవెళ్లలో యాదయ్యను గెలిపించి సిఎం కెజిఆర్‌కు కానుగ ఇవ్వాలన్నారు. మంచిమనసున్న యాదయ్యను గెలిపించాలని, చేవెళ్లను మరింత అభివృద్ది చేస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ది పథంలో దూసుకుపోతుందని, మూడవ సారి సిఎంగా కెసిఆర్ గెలువబోతున్నారన్నారు. యాదయ్య హ్యాట్రిక్ సాదించడం ఖాయమని, అయుధాలు సరఫరా చేసే క్రిమినల్ కాంగ్రెస్ అభ్యర్ధి భీంభరత్‌ను ఇంటికి పంపించాలన్నారు. చేవెళ్ల జనం అలోచన చేయాలని, కాంగ్రెస్ పార్టీ భీంఫాం ఎందుకు అలస్యం జరిగిందన్న విషయం అలోచన చేయాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్య మాట్లాడుతూ 150 సంవత్సరాలు చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ టికెట్ ఏలాంటి వ్యక్తికి ఇచ్చి ఎంతకు దిగజారిందో అర్ధమౌతుందన్నారు. మనుషులను చంపిన కేసులు.. పరారిలో ఉన్న వ్యక్తిపై 30 కేసులు ఉన్నాయని, సుఫారీ కెసులు, భూదందాలు, మర్డర్ కేసులు బెదిరింపులు అయుదాలు కేసులున్న వ్యక్తిని పోటిలోకి దింపడం ఎంత వరకు సమంజసమన్నారు. మతత్వాల పార్టీలకు అవకాశం ఇవ్వకుడదని, ఊసరవెల్లిలా పార్టీలు మారిన నాయకులను తరిమికోట్టాలన్నారు. పూటకో పార్టీని మార్చిన రత్నం నిచ పుచరిత్రను గ్రహించాలన్నారు. మిషన్ భగిరథ ద్వారా ఇంటింటికి నల్లా నీళ్ల ఇవ్వడం జరిగిందని, 111 జీఓ 84 గ్రామలకు దిగుబండగా మారిందని, 69 జీఓ వచ్చిందన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే హైదరాబాద్‌కు సమానంగా చేవెళ్లను అభివృద్ది చేస్తామన్నారు. మరోసారి బారి మెజార్టీతో గెలిపించాలని కాలే యాదయ్య కోరారు.

# దేవుని మాన్యం భూములలో రిజిష్ట్రేషన్‌కు క్లియరెన్సు

**-హర్షం వెళ్లిబుచ్చిన విద్యానగర్ కాలనీవాసులు**



మున్సిపల్ కమీషనర్‌కు ఉత్తర్వుల కాపీని అందజేస్తున్న విద్యానగర్ కాలనీ అసోషియేషన్ అధ్యక్షులు పాష, ఇతర సభ్యులు

**ఆమనగల్లు, నవంబర్09, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణం నడిబొడ్డున ఉన్న విద్యానగర్ కాలనీతోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలు సర్వేనెంబర్ 1457, 1459 దేవుని మాన్యం భూములలో దశాబ్దాల క్రితం వెలసిన వెంచర్ల ప్లాట్లు, నివాస గృహాలు, స్థలాలకు నిషేధిత జాబితా నుండి విముక్తి లభించిందని విద్యానగర్ కాలనీ అసోషియేషన్ ప్రెసిడెంట్ ఎంఏ పాష, ఉపాధ్యక్షులు వర్కాల శేఖర్, ప్రధాన కార్యదర్శి జంగయ్య, కోశాధికారి జిల్లెల సుదర్శన్‌రెడ్డిలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దేవాదాయ భూములపై రిజిష్ట్రేషన్‌ల ప్రక్రియను నిలిపివేయడంతో ఆమనగల్లు విద్యానగర్ కాలనీతోపాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల భూములపై నిషేధిత ప్రభావం పడింది. అప్పటికే వందల ఇళ్ళు నిర్మించుకుని ఉన్న విద్యానగర్‌లో నివాసస్థులు నిషేధిత సమస్యతో ఇబ్బందులు ఎదుర్కున్నారు. దీంతో అధ్యక్షుడు పాష నేతృత్వంలో కమిటీ సభ్యులు సమస్యను దేవాదాయశాఖ, రిజిస్ట్రేషన్, జిల్లా కార్యాలయాలకు తగిన ఆధారాలతో విన్నవించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా విచారణ అనంతరం సర్వేనెంబర్1457, 1459 భూములపై ఉన్న నిషేధాన్ని ప్రభుత్వం తొలగించింది. ఈమేరకు గురువారం విద్యానగర్ కమిటీ అసోషియేషన్ అధ్యక్షుడు పాష నేతృత్వంలో సభ్యులు ఆమనగల్లు మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్, మహేశ్వరం రిజిస్ట్రేషన్ అధికారికి ప్రభుత్వ ఉత్తర్వుల పత్రాన్ని అందజేసి క్రయవిక్రయాలకు, ఇంటి నిర్మాణాలకు అనుమతులు జారీ చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాండు, మ్యాక వెంకటేశ్వర్‌రెడ్డి, పర్వతాలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్,కాంగ్రెస్ నామినేషన్లు దాఖలు

**ఆదిభట్ల నవంబరు9, ప్రభాతవార్త :**
అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఒకరోజు ముందుగా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆర్‌డిఓ కార్యాలయంలో నామినేషన్లు వేశారు. ఇరువర్గాల ర్యాలీలు నిర్వహించారు. మల్ రెడ్డి రంగారెడ్డి తన స్వగ్రామైన తొర్రూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు భారీ ఎత్తున వేలాది మందితో బయలుదేరి అట్టహాసంగా ఇబ్రహీంపట్నం కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు...రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు ధైర్యంగా ఉండాలని సామాన్య ప్రజలను పార్టీకి గుర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్‌రెడ్డి రామ్ రెడ్డి, మర్రి నిరంజన్ రెడ్డి, భూపతిగాళ్ల మహిపాల్, పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ : సర్పంచ్ లక్ష్మయ్య



ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య

**మాడ్గుల, నవంబర్05, ప్రభాతవార్త:**-కల్వకుర్తి శాసన సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థీ కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా మండలంలోని పాత బాహ్మణపల్లి గ్రామ పంచాయితీలో సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య అధ్వర్యం లో గడుపగడుపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలంత కాంగ్రెస్‌తోనే ఉన్నారన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థీ కసిరెడ్డి నారాయణరెడ్డికి ఓటు వేసి అత్యధిక మీజారిటీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం, ఇంద్రరెడ్డి, నార్లకట్ల వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను ఆశీర్వదించండి



ఇంటింటి ప్రచారంలో ప్రజలను కలిసి బిఅర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న మాజీ ఎంపిపి శోభాఈశ్వర్‌గౌడ్

**కందుకూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:**
అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కొరుతు మండలంలో బిఆర్ఎస్ శ్రేనులు గ్రూపులు గ్రూపులుగా గ్రామాల వారిగా వెల్లి ఇంటింటి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ క్రమంలో బాగంగా మండల మాజీ ఎంపిపి వి శోభాఈశ్వర్‌గౌడ్ గురువారం మండల పరిదిలోని నేదునూరు, మాన్యగూడ గ్రామాలలో ఓటర్లవద్దకు వెల్లగా జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి బృందం లేమూరు గ్రామంలో, ఇంటిటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు...తెలంగాణలో అమలు జరిగిన అభివృద్ది సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఈవిషయాలను గుర్తించాలని జరుగబోయే ఎన్నికలలో బిఅర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. మొసంచేసి మాయమాటలు చెప్పి ప్రజలను మోసంచేసే వారిమాయలో పడి ఓటువేస్తే గోసపడక తప్పదని సూచించారు. ఈ కార్యక్రమాలలో అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు నాయకులు ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి యాదయ్య, మేఘనాద్‌రెడ్డి, తాళ్ళ కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, కాకిరవి, గణేష్, రేవంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీదర్, కొండల్‌రెడ్డి, సంజీవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, రహీమ్, ప్రభాకర్, మల్లేష్, తో పాటు అయా గ్రామాల యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**షాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వామేనని టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముద్దెంగూడ, సంకేపల్లిగూడలో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పామెన భీంభరత్ పుట్టినరోజు సందర్బంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.... గత పదేళ్లగా అధికార అహంకారంతో విర్రవీగే బీఆర్ఎస్ ప్రభుత్వం పని అయిపోయిందని, ఇక కాంగ్రెస్ శకం ఆరంభం కాబోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 6గ్యారంటిలను అమలు చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు యాదయ్య, చంద్రయ్య, గౌరీశ్వర్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇల్లులేని పేద మహిళకు బిఆర్ఎస్ పార్టీ అండ



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కడ్తాల్, నవంబరు 09 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన క్యామ కవిత భర్త అంజయ్య గృహిణికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలిచారు. ఇటీవలే మరణించిన క్యామ అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఇల్లులేని నిరుపేద కుటుంబానికి కడారి రామకృష్ణ 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి, భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు క్యామ వెంకటయ్య, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, వార్డు సభ్యులు రామచంద్రయ్య, నాయకులు కుల పెద్దలు, ఇప్పల కృష్ణయ్య, క్యామ జంగయ్య, చేగూరు మహేష్, కౌకుంట్ల మహేష్, శ్రీను, ఎల్లమోని జగన్, మూఢ రవి, కంబాలపల్లి అంజి, సిద్దిగారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార పాటల సిడి ఆవిష్కరణ




కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ ఎన్నికల ప్రచారం కోసం రూపొందించిన పాటల సిడి ఆవిష్కరణ

**మొయినాబాద్, నవంబర్ 9 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం కోసం రూపొందించిన పాటల సిడిని అభ్యర్థి భీమ్ భరత్ గురువారం ఆవిష్కరించారు. మండలంలోని చిన మంగళారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ పాటల సిడిని తయారు చేసి ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా గన్నెపాగ నర్సింగరావు మాట్లాడుతూ జనం మెచ్చిన జన నేత భీమ్ భరత్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. అభిమానంతో యుద్ధం మొదలైందంటూ పాటలు పాడిన సిడిని ఆవిష్కరింప చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అలుపెరుగని కృషి చేయాలని ఆయన కోరారు. రాక్షస పాలన కొనసాగిస్తున్న టిఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న మంగళారం గ్రామానికి చెందదిన నాయకులు గన్నెపాక నరసింహారావు, హిమాయత్‌నగర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మేకగూడలో లింద్ స్ట్రామ్ క్లీన్ రూమ్ పరిశ్రమ ప్రారంభం



మేకగూడ లింద్‌స్ట్రామ్ పరిశ్రమను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

**నందిగామ నవంబరు9, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలకు లైఫ్ సైన్సెస్ హాబ్ కేంద్రంగా హైదరాబాద్ మారిందని తెలంగాణ పరిశ్రమల కార్యదర్శి జయోష్ రంజాన్ అన్నారు. నందిగామ మండలం మేకగూడ గ్రామ శివారులో లింద్ స్ట్రామ్ ఇండియా, పిన్నిష్ లింద్ స్ట్రామ్ వర్క్ వేర్ క్లీన్ రూమ్ పరిశ్రమ ప్రారంభోత్సవానికి తెలంగాణ పరిశ్రమల కార్యదర్శి జయోష్ రంజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని పరిశ్రమల సీఈఓ జుహా లారియో మేనేజింగ్ డైరెక్టర్ జయంత్ రాయ్ తదితర ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. మూడు ఎకరాల స్థలంలో నిర్మించిన ఈ పరిశ్రమలో సుమారు వెయిమంది ఉపాధి దోరుకుతుందన్నారు. ఔషద పరిశ్రమలు ,ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్‌కేర్, ఎలక్ట్రానిక్, అత్యాధునిక సంకేతికాల తదితర క్లిష్టమైన పరిశ్రమలకు లింద్ స్ట్రామ్ సేవలం దిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనుపయ్ చక్రవర్తి ,దీక్షాసింగ్, అభినవ్ సూద్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి నవంబరు9, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడమర తండ్రా గ్రామపంచాయతీకి చెందిన పత్యవత్ రుకలి మరణించడంతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారికి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలు, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి 3వేలు, సర్పంచ్ బుజ్జీ కృష్ణ నాయక్ 2వేలు, తండా వాసి రాములు నాయక్ రూ. 2వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, శంకర్, వార్డు సభ్యులు పుల్య రతన్, పాండు, హనుమంతు, రవి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

**గట్టుఇప్పలపల్లి :** మండలం పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన గండికోట ఆంజనేయులు మరిణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎదుల రాజు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, అనంత రాములు, మధుసూధన్ రెడ్డి, జోళం వెంకటయ్య, విజేందర్ జోలం, ఇట్యాల రవీందర్, లింగం యాదవ్, రాజు, ప్రవీణ్, టేకుల కొండల్, ఆంజనేయులు, రాఘవేందర్, వీరేష్, పర్వతాలు, సైదులు యాదవ్, అభినవ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నామినేషన్లు




బీఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్య




బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం

**చేవెళ్ల నియోకవర్గంలో...**
**చేవెళ్ల, నవంబర్ 9, ప్రభాతవార్త :** చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేసేందుకు 13 మంది అభ్యర్ధులు 16 సెట్లు నామినేషన్స్ వేశారని చేవెళ్ల ఆసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్ తెలిపారు. గురువవారం ఎంబిటి అభ్యర్ధి అరకలి కిరణ్‌కుమార్, స్వతంత్ర అభ్యర్ధి కొత్త రవీందర్, స్వతంత్ర అభ్యర్ధి బేగరి రతనయ్య, బిజెపి అభ్యర్ధి కెఎస్ రత్నం, బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్య, స్వతంత్ర అభ్యర్ధి సున్నపు వసంతం, స్వతంత్ర అభ్యర్ధి గిరిగిళ్ల మాణిక్యం, కాంగ్రెస్ అభ్యర్ధి పామోన బీంభరత్, బిఎస్‌పి అభ్యర్ధి టి.రాజు రాజమహేంద్రవర్మ, స్వతంత్ర అభ్యర్ధి మద్దెల సత్యనారాయణ, మహరాజ్ ధర్మ సమాజ్ అభ్యర్ధి ముప్పిడి స్టాలిన్ రవీంద్ర మహరాజ్, స్వతంత్ర అభ్యర్ధి తుడుము పాండులు మొత్తం 16 సెట్ల నామినేషన్‌లను దాఖలు చేశారు.




నామినేషన్ దాఖలుచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో...**
**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నంలో నామినేషన్ల జోరు కొనసాగుతుంది. నామినేషన్ల ప్రక్రియ చివరి ఘట్టాని రావడంతో వివిధ పార్టీల అభ్యర్ధులు, స్వతంత్ర్య అభ్యర్ధులు నామినేషన్లు వేస్తున్నారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు.. 19 నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి 2 సెట్ల నామినేషన్ వేయగా, బిఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 3 సెట్లు నామినేషన్ వేసారు. ఇక సిపిఎం అభ్యర్థి పి. యాదయ్య, డిఎస్పి అభ్యర్థి తులసి గారి రవీందర్, యుగతులసి పార్టీ అభ్యర్థి సుధాకర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి సందీప్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేసారు. ఇక స్వతంత్ర అభ్యర్థులు చిక్కుడు గుండాలు, కొంతం మాధవ రెడ్డి, మాలోత్ శివ, వంగేటి నరేందర్ రెడ్డి, మంకు మురలి, రావుల సాయి కిరణ్‌లు తమ నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అనంతరెడ్డికి అందజేశారు. నేడు చివరి రోజు కావడంతో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశముంది.




నామినేషన్ దాఖలు చేస్తున్న జంగయ్య




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామోన బీంభరత్ తరుపున జ్యోతి




బిఎస్‌పి అభ్యర్థి రాజ మహేంద్రవర్మ నామినేషన్‌లు వెసిన దృశ్యం

**మాడ్గుల నియోకవర్గంలో...**
**మాడ్గుల, నవంబర్09, ప్రభాతవార్త:**-కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రజాశాంతి పార్టీ అభ్యర్థిగా మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామనికి చెంది కట్ట జంగయ్య గురువారం కల్వకుర్తి ఎన్నికల అధికారి కార్యాలయంలో తన నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, ప్రవీణ్, గణేష్, వినోద్, కుమార్ తదిదరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి చేయని బీఆర్ఎస్ పార్టీ మనకోదు

**-మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్**



మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్

**కోట్‌పల్లి, నవంబరు 09, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని అలాంటి బీఆర్ఎస్ పార్టీకి మనకోద్దు అని అభివృద్ధి పనులు చేస్తే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య చేతన్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మోత్కుపల్లి మాజీ సర్పంచు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సురేష్, నాయకులు యూత్ ప్రధాన కార్యదర్శి తలారి బాబు, దుర్గంచెర్వు పాండు, బి,శ్రీకాంత్, పి,రాజేందర్‌రెడ్డి, ఎస్,శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ నారాయణరెడ్డి, ఖాజా, సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్ అశోక్, పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతిమణి ఇంటింటా ప్రచారం



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న సబితా ఆనంద్

**ధారూర్ నవంబరు9, ప్రభాతవార్త :** కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతిమణి సబిత ఆనంద్ కొరారు. మండల పరిధిలోని నాగారం గ్రామంలో జడ్పిటిసి సుజాత, ఎంపిటిసి శ్వేత నరోత్తం రెడ్డి, సినియర్ నాయకుడు రాజేందర్ రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు భీమా , కెసిఆర్ కిట్, 24 గంటల కరెంట్ ఇస్తున్న ఘనత కెసిఆకే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఉమ పార్వతి, సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, గోపాల్ రెడ్డి, ఖుద్రత్ అలీ, ఖాసీం, వెంకటయ్య గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిపూరంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

**మర్పల్లి నవంబర్ 9 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని సిరిపూరం గ్రామంలో గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు మరోమారు బీత్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు నాయకులు వబట్టు రమేష్ ,కృష్ణరెడ్డి ,అంజిరెడ్డి నర్షిహ్మరెడ్డి, అనంతి ,బాబు, కృష్ణ ,భుపత్‌రెడ్డిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు లన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అబివృద్ధికి పాటుపడుతున్నా ఒకైక ప్రభుత్వం మన్నారు. మరోసారి ప్రజలు కేసిఆర్‌ను, ఆశీర్వదిస్తారని మరిన్ని సంక్షేమ పథకాలతో, ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్షమన్నారు. ప్రభుతకవం అమలు చేస్లున్న సంక్షేమ పథకాలే మీార్ఎస్‌ను గెలిపిస్తాయని అన్నారు ఈకార్యక్రమంలో పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గోన్నారు.

## చెక్ పోస్టును తనిఖీ చేసిన సీఐ



చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ అంజనేయులు

**మర్పల్లి నవంబర్ 9 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని కోంశట్టిపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సీఐ అంజనేయులు, మర్పల్లి ఎస్ఐ శ్రీధర్‌రెడ్డిలు, గురువారం నాడు పరిశీలించారు వాహానాల తనిఖి రిజిస్టర్‌ను పరిశీలించారు. వహానాలను తనిఖి చేశారు. సీఐ అంజనేయులు మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని తనిఖి చేయాలని పోలీసులను ఆదేశించారు. అక్రమ డబ్బు, అక్రమ మద్యం, తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు చెక్ పోస్టుల వద్దనే కాకుండా రాత్రి సమయంలో చెక్ పోస్టులు లేని దారుల్లో, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిన నేతలు

**శంకర్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:** చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామం నుంచి సర్పంచ్ లలిత నరసింహ ఆధ్వర్యంలో గురువారం భారీ ఎత్తున తరలి వెల్లారు. యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు.



బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిన బిఆర్ఎస్ నేతలు

# రాష్ట్రాన్ని తాగుబోతుల తెలంగాణ చేసిన కెసిఆర్

**-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్**



తొరుమామిడి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్

**బంట్వారం, నవంబరు 09, ప్రభాతవార్త;** గత పదియేండ్ల నుండి బంగారు తెలంగాణ అని చెప్పి, తాగుబోతుల తెలంగాణగా మార్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని తోరుమామిడి బొపునారం, సుల్తాన్‌పూర్, యాచారం తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల న ండి కేసిఆర్ తన కుటుంబ సభ్యులు అందరూ కలిసి వేల కోట్ల దోచేశారని చెప్పారు. బంగారు తెలంగాణ అంటూ ప్రజలను నమ్మించి వీది వీదికి బెల్ట్ షాపులు పెట్టి తాగుబోతుల తెలంగాణగా మార్చారన్నారు..రూ. 5లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని వ్యాఖ్యానించారు. త్వరలో తమ ప్రభుత్వం రాబోతుందని రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ప్రతి నిరుపేదలను గుర్తించి, వారికి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పదేళ్ల న ండి ప్రజలను వంచించి మోసం చేసి, ఇచ్చిన హామీలను అమలు పరచని కెసిఆర్ కుటుంబాన్ని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చేతి గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.వెంకటేశం జిల్లా స్థాయి నాయకులు రత్నారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచెంద్రరెడ్డి, స్థానిక నాయకులు ఎంపీపీ ప్రభాకర్, జెడ్పిటిసి సంతోష, అలంపల్లి శ్రీనివాస్, పంది వెంకటయ్య, రంగారెడ్డి, మున్నాభాయ్, వీరేశం, నూర్ణంపల్లి రవీందర్ రెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరు : ఎంపి రంజిత్‌రెడ్డి

**- రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన రోహిత్‌రెడ్డి**

**- తాండూరులో బీఆర్ఎస్ పార్టీ భారీ ర్యాలీ**



రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన రోహిత్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని, తాండూరులో కూడా రోహిత్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. గురువారం తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ హవా కొనసాగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టనున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన ఏర్పడిందని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పక్కా గెలుస్తారని.. తాండూరులో రోహిత్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. మరోవైపు రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత ప్రజలకు నేను చేసిన అభివృద్ధిని చూసి అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తాండూరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తనపై ఉందన్నారు. తాండూరు బిడ్డగా.. లోకల్ అభ్యర్థిగా మరో సారి గెలిచేది నేనే అని ధీమా వ్యక్తం చేశారు.

**తాండూరులో భార్యీ రాలీ.. అడుగడుగునా ప్రజల నీరాజనం..**

తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజా ఆశీర్వాదంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గురువారం తన రెండో సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసేందుకు పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అబేద్కర్ చౌక్ నుండి ప్రారంభించిన ర్యాలీ ఇందిరాచౌక్‌మీదుగా మల్లప్ప మడిగ, శివాజీచౌక్ నుండి విజయవిద్యాలయ రోడ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజు జరుగుతున్నది నామినేషన్ ర్యాలీగా లేదని.. విజయోత్సవ ర్యాలీగా కనిపిస్తుందని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో తాండూరు బిడ్డకు. ముక్కు మొహం తెలియని ఓ పరాయి వ్యక్తికి మద్య జరుగుతున్నాయన్నారు. తాండూరు ప్రజల సంక్షేమం కోసం గత ఐదేళ్లుగా సేవకుడిగా పనిచేసిన తనకు ప్రజల ఆశీర్వాదం ఉందని.. అందుకే ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చిన పరాయి వ్యక్తులను రపజలు తరిమికొట్టాలని.. మరోసారి తాండూరు బిడ్డగా నన్ను గెలిపించి ఆశీర్వదించాలని కొరారు.

# అభివృద్ధికి అడ్డుపడే ఆనంద్ వద్దు..

**-చైర్మన్ పదవి పైసలిచ్చి కొనుక్కున్నా..**

**-కొనుక్కున్న పదవిపై ఆనంద్ అజామాయిషీ ఏంటి..?**

**-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల**



ఎన్నికల ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల

**వికారాబాద్, నవంబర్ 09, ప్రభాతవార్త:** అభివృద్ధికి అడ్డుపడే ఎమ్మెల్యే అనంద్ మనకు వద్దు అని, అబివృద్ధి చేసే ప్రసాద్ కుమార్‌ను గెలిపించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు గుడుపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ, చైర్‌పర్సన్ పదవి తనకు ఊరుకే రాలేదని, ఎమ్మెల్యే ఆనంద్ వద్ద బేరసారాలు ఆడి కొనుక్కోవడం జరిగిందని అన్నారు. కొనుక్కున్న చైర్మన్ సీటుపై ఎమ్మెల్యే ఆనంద్ అజామాయిషీ చేయడం ఏమిటని ఆనంద్‌పై ఘాటుగా వ్యాఖ్యానించారు. మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేస్తే.. కొన్నవారికే పూర్తి హక్కు ఉంటుందని, తాను చైర్మన్ పదవి కొనుగోలు చేసినా..అజామాయిషీ మాత్రం ఎమ్మెల్యే ఆనంద్ చేసేవారని మండిపడ్డారు. తాను చైర్‌పర్సన్ అయినందున..పార్టీల కతీతంగా నిధులు కెటాయించాల్సి వస్తే, కాంగ్రెస్ కౌన్సిలర్ ఉన్న వార్డులలో నిధులు కెటాయించవద్దని ఎమ్మెల్యే ఆనంద్ చెప్పే వారని, ఇదెక్కడి ప్రజాస్వామ్యమని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ అభివృద్ధిని అడుగడుగున అడ్డుకున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు వికారాబాద్ పట్టణ ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ కు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. మహిళా చైర్ పర్సన్‌గా పట్టణ ప్రజలు అవకాశం ఇస్తే...ఎమ్మెల్యే ఆనంద్ అహంకారపూరితంగా వ్యవహరించి ఎన్నో అవమానాలకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేద్దామంటే అడుగడుగునా అడ్డుపడ్డారని, అలాంటి వ్యక్తిని మరోసారి గెలిపించుకుంటే అభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ప్రజానాయకుడి గా పేరొందిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, కౌన్సిలర్ మురళి, దేవి, మాజీ జెడ్పిటిసి ముత్తాహార్‌షరీఫ్, నాయకులు రెడ్యానాయక్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డిని ఓడించాలి

**-గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ పిలుపు**



పూడూరు వ్యవసాయక్షేత్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్, నాగేందర్‌గౌడ్ తదితరులు

**పూడూరు. నవంబర్ 9, ప్రభాతవార్త :** లంబాడీలు సారకు, నోట్లకు అమ్ముడు పోయటోళ్లని తప్పుడు ప్రచారం చేసిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించి రాష్ట్రంనుండి తరిమి కొట్టాలని గిరిజన విద్యార్థిసంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం పూడూరు మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయక్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పరిగి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జీ నాగేందర్‌గౌడ్, ఎంపిపి మల్లేశంతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలమంది లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడింది కెసిఆర్ అని, తండాల్లో మౌలిక వసతులతోపాటు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమని వివరించారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికోసం ఏనాడూ పనిచేయలేదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటుకోసం ఉద్యమంలో పాల్గొన్న తాము రాష్ట్ర అవతరణ అనంతరం తమ హక్కలను కొన్నింటిని సాధించుకున్నామని, మిగతావి ఎన్నికల అనంతరం నెరవేర్చేందుకు సిఎం దగ్గర హామీ తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 60అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు మిగతావాటిలోకూడా తమజాతి ఓట్లకు ప్రాధాన్యత ఉంటుందని ఈ ఎన్నికల్లో గంపగుత్తగా ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డితోపాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని పిలుపు నిచ్చారు. గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ గిరిజనులకోసం బిఆర్ఎస్‌పార్టీ 7 అసెంబ్లీ సీట్లను కేటాయిస్తే కాంగ్రెస్ 4సీట్లతోనే సరిపెట్టిందని వివరించారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చింది కెసిఆర్‌అని, జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసి గిరిజన బిడ్డల ఉన్నత చదువులకు దోహదపడింది బిఆర్ఎస్‌అని పేర్కొన్నారు. తాండాల్లో తాగు, సాగునీటితోపాటు కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుభీమా, తదితర సక్షేమ పథకాలు గిరిజనులకు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటి మాజీ అద్యక్షుడు అజారుద్దీన్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు లోకేష్ నాయక్, అరుణ్‌నాయక్, రోహిత్ నాయక్, సుధీర్ చక్రవర్తి, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఎం రాంచెంద్రారెడ్డి, రయీస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

**- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి**

**తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానాకి కృషి చేస్తానని తాండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులను మనోహర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ డబ్బులు వచ్చేలా.. ఆరోగ్య కార్డుల ద్వార సత్వర వైద్యం అందేలా తన వంతు ప్రయత్నిస్తానని తెలిపారు. తాండూరు ప్రాంతంలో ఒక్క సారి తనకు అవకాశం కల్పించాని, అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి.

## కొడంగల్‌లో ఐదు నామినేషన్‌లు దాఖలు



ఆర్‌ఓకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి

**కొడంగల్, నవంబర్ 9ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియలో భాగంగా ఐదు నామినేషన్‌లు రావడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. గురువారం నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి తరపున మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావు ఓ సెట్ నామినేషన్ దాఖలు చేయగా అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి వెళ్ళి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరోసెట్ నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ నుంచి క్రిష్ణానాయక్, బహుజన ముక్తి పార్టీ తరపున రాథోడ్ సూర్యానాయక్, తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ తరపున రాముకోట్రికె నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన మనోహార్‌రెడ్డి



నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న మనోహార్‌రెడ్డి.

**తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి గురువారం తన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు అర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం మనోహార్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాస్‌కు అందజేశారు. మనోహార్‌రెడ్డి వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జెడ్పిటీసీ ధారాసింగ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, సోమశేఖర్ ఉన్నారు.

## రామ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికిన కలెక్టర్ భారతి హోలికేరి



కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ భారతిహోలికేరి, అదపు కలెక్టర్ ప్రతిమసింగ్.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 9(ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులను భారత ఎన్నికల కమీషన్, రంగారెడ్డి జిల్లాకు నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి తెలిపారు. గురువారం జిల్లాకు చేరుకున్న 49 ఎల్బీనగర్, 50 మహేశ్వరం నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు రామ్ కుమార్‌కు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హోలికేరి అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌తో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



**తలకొండపల్లి నవంబరు9, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముక్తాల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన కాంగ్రెస్ ,బిజెపి పార్టీల నాయకులు ,యువకులు 80 మంది ఎమ్మెల్యే , జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ఎఎంసి చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈసారి కూడా రాష్ట్రంలో, కల్వకుర్తిలో బీఆర్ఎస్ జెండా గెలువడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, కటికల శేఖర్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు నిధురం యాదయ్య, ఉపాధ్యక్షులు చెన్నయ్య, గణేష్, యూత్ అధ్యక్షుడు అశోక్, గోదా నరసింహ గౌడ్, వనం నర్సింహా, పాలాది రామయ్య, అయ్యన్న, మంకల్ యాదయ్య, మంద రమేష్, సొడం రమేష్, రామకొండ, లక్ష్మణ కొండ, శంకర్, బైండ్ల కృష్ణ, మల్లయ్య, కురుమయ్య, నిదురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పూజలు



శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్, నవంబర్ 9ప్రభాతవార్త** కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దంపతులు స్థానిక శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భగాంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్దిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆయన తన సతీమణి, పార్టీ నాయకులతో కలిసి శ్రీవారి ఆలయంలో ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పాదాల ముందు పార్టీ అదిష్టానం అందించిన భీఫాం, నామినేషన్ పత్రాలను ఉంచి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు ఆశీర్వదించిన అనంతరం సోదరుడు మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. కాగా నరేంద ర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా గిరిజన మహిళల నృత్యాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో హోరెత్తించారు.

## నేడు నామినేషన్ వేయనున్న మంత్రి సబితారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 9 (ప్రభాతవార్త) :** నేడు మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి నామినేషన్ వేయనున్నారని, కావున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 9 గంటలకు హైదారాబాద్ నుండి కర్మాన్‌ఘాట్‌కు మంత్రి సబితారెడ్డి బయలుదేరి అక్కడి కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి 10 గంటలకు హనుమాన్ దేవాలయం, కర్మాన్‌ఘాట్ వద్ద నామినేషన్ పేపర్లు పూజా కార్యక్రమంలో పాల్గొంటారని, కర్మాన్‌ఘాట్ ఆంజనేయస్వామి వద్ద పూజ అనంతరం భారీ బైక్ ర్యాలీ, గులాబీ సైనికుల సంబరాలలో నామినేషన్ కార్యాలయానికి వెళ్లనున్నారన్నారు. బైక్ ర్యాలీ కర్మాన్‌ఘాట్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి, వయా బాలాపూర్ ఎక్స్ రోడ్డు, శివాజీ చౌక్, పహాడ్ షరీఫ్, తుక్కుగూడ, సర్కిల్, మహేశ్వరంగేట్, సిరిగిరి పురంగేటు, మహేశ్వరం ఎంఆర్ఓ కార్యాలయం వద్దకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. సకాలంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలన్నారు.

### నాటు సారా విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ కాశీనాథ్

**పెద్దేముల్, నవంబరు 9, ప్రభాతవార్త:** నాటు సారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..గురువారం పెద్దేముల్ మండలం తట్టెపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో నాటు సార తయారు చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, పెద్దేముల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాడులలో సుమారు 150 లీటర్ల బెల్లంపాకం, 15 లీటర్ల నాటు సారాను సీజ్‌చేసి, నాటు సారా తయారికి సంబంధించిన వస్తువులను ధ్వంసం చేశా రు. నాటు సారా కాస్తున్న చవాన్ అశోక్‌ను అదుపులోకి తీసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలో గట్టి నిఘా ఏర్పాటు చేసామని, నాటు సారా తయారు చేసిన, విక్రయించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



నాటు సారా తయారు చేస్తున్న స్థావరం